# 20

# ప్రభువైన యేసుతో నీవు ఏమి చేయబోతావు?

ఈ లోకం ఎంత పెద్దదిగాను, ఎన్ని భాగాలు కలిగిందిగాను ఉన్నా, దైవ లేఖనాల ప్రకారం, నిత్యత్వంలో నివసించబోయే జీవితానికి యిది కేవలం సిద్ధపడే చోటు మాత్రమే గనుక, జీవితానికి యిక్కడ కేవలం ప్రారంభం మాత్రమే జరుగుతుంది. ప్రతి మానవ జీవియు జీవించు ప్రాణియైయుండి, ఈ లోకం దాటిన తరువాత అటు పరలోకంలోనో, యిటు నరకంలోనో ఉండబోతాడు. క్రొత్త నిబంధన మనకొరకు నిత్య జీవాన్ని, నిత్య నాశనాన్ని గూర్చి కూడా వర్ణిస్తుంది (మత్తయి 25:46). నిత్యత్వంలో ఈ రెండింటికి మధ్య స్థలమనేదేదీ ఉండబోయేది లేదు. క్రీస్తు ప్రభువు తిరిగివచ్చే సమయంలో, సజీవులేమి మృతులేమి–జనులందరు, తమ నిత్య నివాసాలలో ప్రవేశించి, నిత్యము అక్కడే ఉండబోతారు. అది ఎంతటి గంభీరమైన భావన! ప్రభువైన యేసుతో మనం ఏమి చేయబోతామో అనే నిత్య నివాసమునకు సంబంధపడియుంటుంది. నీవు క్రైస్తవుడుగా మారడానికి తీర్మానించుకొని, సమృద్ధియైన జీవాన్ని నీవు యిప్పుడే కలిగియుండి, రాబోయే లోకంలో నిత్యజీవాన్ని అనుభవించేలా (1 యోహాను 2:25) క్రీస్తుకొరకు జీవించుమని (యోహాను 10:10) మేము నిన్ను బతిమాలుకొంటున్నాం.

ఈ అంశము లేఖనాల్లో చర్చింపబడినట్టే, "సంఘము"లో నమ్మకమైన సభ్యుడుగా రూపొందడం అనే ఈ పఠనం యొక్క ముగింపుకు మనం వచ్చి చేరుకున్నాం. దేవుని కుమారుడైయున్న యేసు క్రీస్తుకు – నీవు క్లుప్తంగా పరిచయం చేయబడ్డావు. ఆయన ఈ లోకానికి అవతరించి, తన జీవితం ద్వారాను, బోధల ద్వారాను, చూపిన ప్రేమ ద్వారాను దేవుడు ఎట్టివాడైయున్నాడు, దేవుని చిత్తము ఏమైయుంది అనే సంగతులను ప్రత్యక్షపరచాడు. తన రక్షణ సందేశానికి విధేయుడై దేవుని బిడ్డగా జీవింపగోరిన

ప్రతివానికి అది అందుబాటులో ఉండడానికి అనుకూలంగా సిలువలో మన పాపముల కొరకు ఆయన మరణించాడు. ఆయన జీవితం, మరణం అనేవాటి ప్రతిఫలంగా ఏర్పడిన యింకా ఏర్పడుతునే ఉన్న సంఘంయొక్క స్వభావాన్ని కూడా మనం జాగ్రత్తగా పఠించాం. ఒకడు ఆ సంఘమందు ఎలా ప్రవేశించి, ఈ లోకంలో ఆ సంఘంగా ఎలా జీవిస్తాడో కూడా నీవు చూచావు. ఇప్పుడు "యేసును గూర్చి నేనేమి చేయాలి?" అనే తీవ్రమైన, నీ వెన్నడు తలంచని ప్రశ్న వద్దకు వచ్చావు.

క్రైస్తవుడువుగా మారి, మిగిలిన నీ జీవిత కాలమంతా క్రీస్తును నమ్మకంగా వెంబడించే వాడవైయుండడానికి తీర్మానించుకుంటావని క్రైస్తవులయొక్క నిష్కపటమైన ప్రార్థనయు, యథార్థమైన నిరీక్షణయునైయుంటుంది. నీవు దీన్ని చదువుతున్న కాలంలో, "నేను క్రైస్తవుడనైయుండగోరతాను" అని నీవు యింతక ముందు నీకు నీవే చెప్పుకొని యుండవచ్చు. "క్రైస్తవుడవ్వడానికి యింకా నాకు కొన్ని ప్రశ్నలున్నాయి; ఆ ప్రశ్నలకు జవాబు దొరికినప్పుడు, నేను క్రైస్తవుడనౌతాను" అని నీవు తలంచవచ్చు.

నీవు ప్రశ్నలను అడుగుతున్నట్టయితే, ఈ పుస్తకంలో మిగిలిన భాగాన్ని జాగ్రత్తగా చదువు. అది కొన్ని జవాబులను నీకిస్తుంది. నీవు క్రైస్తవుడవై అలా జీవించాలనే నీ కోర్కెను నెరవేర్చుకొనుటలో నీవనుసరించవలసిన కొన్ని మెట్లను సూచించి, వాటిని వివరించడం కూడా జరుగుతుంది.

## మొదటి మెట్టు: రక్షణ

తీసికోవలసిన మొదటి మెట్టు క్రైస్తవుడవుగా మారడమేననుకో, ఎవడైనా, లోకంలో ఎక్కడైనా, క్రీస్తునందు విశ్వాసముంచి (యోహాను 8:24), మారుమనస్సుపొంది (లేదా తన పాపములనుండి తిరిగి; అపొ. 17:30), యేసును ఒప్పుకొని (రోమా 10:10), పాప క్షమాపణకొరకు అతడు బాప్తిస్మము పొందియున్నట్టయితే, అతడు క్రైస్తవుడు కాగలడు (అపొ. 2:38).

నీవు అడిగే కొన్ని ప్రశ్నలకు జవాబులు చెప్పుతాం:

### "పిల్లల సంగతి ఏమి?"

శిశువులయొక్క గాని, చిన్న బిడ్డల యొక్క గాని బాప్తిస్మాన్ని గూర్చి క్రొత్త నిబంధన ఎన్నడు ప్రస్తావించలేదు. ప్రభువు యెదుట తమ నిర్దోషం విషయంలో వారు సురక్షితంగా ఉన్నందున బాప్తిస్మము పొందనవసరంలేదు. వారు మేలు కీడులు ఎరుగని వారైనందున,

దేవుని దృష్టిలో వారు జవాబు దారులై యుండరు. వారినుండి దేవుడు ఏమి కోరుతున్నాడో దాని విషయమై వారికి స్పృహ వచ్చినప్పుడు (తక్కిన జనులందరివలెనే) దేవుని రక్షణ మార్గానికి లోబడుటవలన వారు క్రైస్తవులవ్వవలసి వస్తుంది. అయినా, వారి నిర్దోషత్వపు స్థితిలో, వారు పాపము చేయలేదు గనుక దేవుని యెదుట వారు సురక్షితముగా ఉన్నారు. వారి మనస్సులతో గ్రహించడానికి, వారు వెదకుచుండగా, తమ్మును ఎవరు నడిపిస్తున్నారో వారియందు విశ్వాసముంచి, సంపూర్ణంగా నిలిపే నమ్మికను బోధింపబడ గలిగిన వారి మాదిరిని అనుకరించవలసిన వారై యుంటారు (మత్తయి 18:3). "పరలోకరాజ్యము ఈలాటి వారిదని" చిన్న బిడ్డలను గూర్చి ప్రభువు తెలియజేశారు (మత్తయి 19:14బి).

యౌవనస్థుడవుగా లేక వయస్సు వచ్చిన వాడవుగా రక్షణ మార్గాన్ని గ్రహించి, దేవుని యెదుట పాపం చేశావని ఎరిగి, రక్షింపబడడానికి క్రైస్తవుడవు కావాలని ఎరిగినప్పుడు, దేవుని యొక్క రక్షణ సంకల్పానికి నీవు లోబడవలసినవాడవై యుంటావు.

## "నేను ఏమి చేయాలి?"

మన పాఠ్యభాగాల్లో, ఒకడు క్రైస్తవుడు ఎలా కావాలనే సంగతిని చూచాం. యేసు దేవుని కుమారుడై యున్నట్టు లేఖనముల ఆధారాలను రుజువులను అంగీకరించడంవలన నీవు క్రైస్తవుడవు కావచ్చు. ప్రభువైన యేసు ఎవరో, ఆయన ఏమి చేయడానికి ఈ లోకానికి అవతరించారో, లోకంలో హెచ్చు తగ్గులు లేని సత్య గ్రంథమైన బైబిలు నీకు తెలియజేసింది. ఈ సందేశాన్ని నీవు అంగీకరిస్తావా? నీవు అలా అంగీకరించినట్లయితే, నీ పాపములనుండి నిన్ను రక్షించి, నీవు దేవుని బిడ్డవగుటకు, దేవుని కుమారుడైన యేసు క్రీస్తు సిలువలో మరణించడానికి ఈ లోకానికి అవతరించినట్టు నీవు విశ్వసించుచున్నావు.

"నేను నా పాపములనుండి తిరిగియున్నానా?" అనే ప్రశ్నను కూడా నిన్ను నీవు అడుగుకోవాలి. ఈ లోకములో నీ వెన్నడు పరిపూర్ణుడవుగా ఉండలేవు కాని మారుమనస్సు పొందడంవలన, నీ జీవితంనుండి పాపాన్ని విడిచిపెట్టడానికి నీవు తీర్మానం చేసికొని, అక్కడనుండి నిష్కపటంగా దేవుని వాక్యాన్ని అనుసరించడానికి పూనుకుంటావు. యథార్థమైన మారుమనస్సుతో పాటు, యేసు నీకు ప్రభువైయుంటారు, మరియు లేఖనాలు నిన్ను నడిపించే గైడ్ బుక్కుగా ఉంటుంది.

అటు తరువాత పాపక్షమాపణ కొరకు క్రీస్తులోనికి బాప్తిస్మమిచ్చే ఒకనిని నీవు కనుగొనవలసిన అవసరముంటుంది. మీ సమాజంలో క్రీస్తు సంఘము ఒకటి

ఉండియుండవచ్చు. అలాగున్నట్టయితే, క్రీస్తులోనికి నీకు బాప్తిస్మమిచ్చే ఒక క్రైస్తవునికి నిన్ను పరిచయం చేసేలా ఒక వ్యక్తిని నీవు కనుక్కో. నీవు ఆ క్రైస్తవునికి పరిచయం చేయబడినప్పుడు, యితరుల ఎదుట యేసును క్రీస్తుగా ఒప్పుకొన గోరుతున్నట్టును, నీ పాపముల క్షమాపణ కొరకు ఆత్మ సంబంధమైన క్రీస్తు శరీరములోనికి బాప్తిస్మము పొందగోరుతున్నట్టును తెలుపుము. నీకు సహాయపడడానికి అతడు సంతోషిస్తాడు.

## "క్రీస్తు సంఘాన్ని నేనెట్లు కనుగొనగలను?"

మత సంబంధమైన తికమకలుగా ఉన్న ఈ దినాలలో, ప్రభువు సంఘంగా ఉండి, ప్రభువు సంఘముగా కొనసాగించడానికి యిష్టపడుతున్న ఒక జనుల గుంపును సంధించడానికి నిశ్చయం చేసికో. తమ్మును తాము ఏమని సూచించుకుంటారో దానిని బట్టి నీవు చెప్పవచ్చు. మానవ కల్పితమైన ఏ పేర్లును వారు పెట్టుకోరు. క్రీస్తు సంఘమని తమ్మును గూర్చి తాము చెప్పుకుంటారు మరియు లేఖనాల్లో కన్పించే యితర పేర్లుతో పిలుచుకుంటారు. సంఘాన్ని సూచించే బైబిలు విధానం కాని పేరుకు తమ్మును తాము అప్పగించుకున్నట్టు నీవు గుర్తించినట్టయితే, వారు మతశాఖల్లో ఒక భాగమైయున్నారనే దానికి అదే గుర్తు, గనుక వారు ప్రభువు సంఘానికి వేరైన, వ్యత్యాసమైనవారనేది ఖాయం.

ఒక గుంపు క్రీస్తు సంఘమో కాదో తెలిసికొనడానికి మరో విధానం – వారు దేవుని వాక్యాన్ని అనుసరిస్తున్నారో లేదో చెక్ చేయాలి. వారి ఉద్దేశములు, వారి గమ్యాలను తీర్మానించడానికిగాను యిక్కడ కొన్ని ప్రశ్నలున్నాయి:

మీరు కేవలం క్రొత్త నిబంధన సంఘమైయుండ ప్రయత్నిస్తున్నారా?
ప్రేమ, కనికరము, ఐక్యత, దయ, సమాజపు సేవను అనుసరిస్తున్నారా?
ఆదివారం ఆరాధనకు కూడినప్పుడు, మీ ఆరాధనా కార్యక్రమం ఎలా ఉంటుంది?
వారంలో ప్రతి తొలి దినం (ఆదివారం), అపొ. 20:7లో వలె ప్రభురాత్రి భోజనంలో పాలుపొందుతున్నారా?
క్రొత్త నిబంధన మాదిరి చొప్పున వాయిద్యాలు లేకుండగనే పాటలు పాడుతున్నారా?
మీరు ప్రభువైన యేసు నామమున ప్రార్థన చేస్తున్నారా?
బైబిలు మాత్రమే మీ మత విశ్వాసంగాను గైడుగాను చదువుతున్నారా?
మీరు వర్ధిల్లినకొలది ప్రతి ఆదివారమున కానుకలు సమర్పిస్తున్నారా? (1 కొరింథీ 16:1, 2)?
సంఘంగా మీరు ఎలా నిర్వహింపబడుతున్నారు? సువార్తికులు, ఉపదేశకులు, పెద్దలు,

పరిచారకులనే దానికి మించిన నిర్వాహణ ఏదైనా ఉందా?[1]
మీకు భూసంబంధమైన కేంద్ర స్థానముందా? లేక కేవలం క్రీస్తునే మీకు శిరస్సుగా చూస్తున్నారా?[2]
లోకంలో మీ పని ఏమి: ప్రభువు యొక్క "ఘనమైన ఉత్తరువును" నెరవేర్చడానికి మీరు వెదకు చున్నారా (మత్తయి 28:19, 20)?

వారెవరో గ్రహించడానికి వెదకుతున్నావు గనుక, ఈ ప్రశ్నలు అడగడం జ్ఞానయుక్తంగా ఉంటుంది. ప్రభువు సంఘ సభ్యుడవై యుంటానికి నీవు కోరుతున్నావే తప్ప, మతశాఖ యొక్క సభ్యుడవైయుండ నీవు కోరడం లేదు (పేజీ 265నుండి–267వ పేజీవరకు చూడు).

క్రీస్తు సంఘాన్ని నీవు కనుగొన లేకపోయినట్లయితే, అప్పుడు నీవు ఒక దానిని ఆరంభించాలి. నీవు దానిని ఈ విధంగా చేయాలి. నిజమైన దేవుని సేవించుటయందు శ్రద్ధ కనుపరచే ఒక యథార్థవంతుని కనుక్కో. అతడు తన బైబిలును చదువుతూ ఉండగా, ఈ పుస్తకాన్ని కూడా చదవమని చెప్పు. క్రైస్తవుడైయుండడంలోను, మీ సమాజంలో ప్రభువు సంఘంగా ఉండడానికి అతడు నీతో జత కూడతాడేమో అడుగు. అతడు క్రీస్తును వెంబడింపగోరినట్లయితే, మీరు ఒకనికొకడు బాప్తిస్మం యిచ్చుకో. మీరు ప్రక్కనుండే ఒక కాలువ, చెరువు లేక నీటిగుంట వద్దకు (ఒకని ముంచడానికి తగినంత నీరు ఉండేచోటికి) పొండి.


నీవు అతనికి బాప్తిస్మ మిచ్చేటప్పుడు, లేఖనాల్లోని మూడు ఆజ్ఞలను నీవు నెరవేర్చేలా జాగ్రత్తపడు. మొదట, నీవు అతన్ని "యేసు దేవుని కుమారుడైన క్రీస్తని నీవు నమ్ము తున్నావా?" అని అడుగు. ఈ ఆజ్ఞను రోమా 10:10లో మనం చూస్తాం. యేసు దేవుని కుమారుడని రూఢిగా నమ్ముతున్నట్టు అతడు చెప్పాలి.

రెండవది, పాపక్షమాపణ నిమిత్తము నీవు అతనిని – సంఘము – క్రీస్తు శరీరంలోనికి బాప్తిస్మమిస్తున్నట్టు నీవు నిశ్చయం కలిగి యుండాలి. గనుక, నీవు అతనికి బాప్తిస్మము యివ్వక ముందు, అక్కడ ఉన్నవారి మేలుకొరకును, అతనికి జ్ఞాపకం చేయడానికిని అక్కడ ఏమి జరుగుతుందో బిగ్గరగా వర్ణించు. దానిని నీవు ఎలా చెప్పవచ్చో ఇక్కడ ఒక మాదిరి ఉంది (మత్తయి 28:19, 20; రోమా 6:3; అపొ. 2:38; మరియు మార్కు 16:16):


తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్కయు నామమున క్రీస్తు యొక్క ఆత్మ సంబంధమైన శరీరమైయున్న క్రొత్త నిబంధన సంఘములోనికి,

క్రీస్తుయొక్క ఆజ్ఞకు విధేయతగా యేసు క్రీస్తు రక్తముద్వారా పాపక్షమాపణ కొరకు నీకు బాప్తిస్మమిస్తున్నాను.

మూడవది, అతనికి బాప్తిస్మ మిచ్చేటప్పుడు, సంపూర్ణంగా అతడు ముంచబడు నట్లు జాగ్రత్తపడు. క్రొత్త నిబంధనలో, బాప్తిస్మమనేది నీటిలో పాతిపెట్టబడడమనే సంగతిని జ్ఞాపకముంచుకో (రోమా 6:4). బాప్తిస్మం ఎలా యివ్వాలో కొన్ని ఉదాహరణలు చూపబడ్డాయి.



నీళ్లు నిండుగా ఉండే ఏ స్థలములోనైనా, బాప్తిస్మం పొందే వ్యక్తి సంపూర్ణంగా నీటిలో ముంచబడేవరకు వెనుక తట్టుకు వాల్చి యుంచవచ్చు.



లోతు తక్కువగా ఉన్న నీటిలో, బాప్తిస్మం పొందే వ్యక్తి క్రిందకూర్చుండి, తాను నీటిలో సంపూర్ణంగా సమాధి చేయబడేవరకు వెనుకకు ఒరగవచ్చు.

నీవు అతనికి బాప్తిస్మమిచ్చినప్పుడు, అదే విధంగా అతడు నీకు బాప్తిస్మమిచ్చేలా చూడు. అతడు కూడా నిన్ను అదే ప్రశ్నలు అడగాలి; నీవు అతనికి బాప్తిస్మమిచ్చినప్పుడు ఏమి చెప్పావో నీకు బాప్తిస్మమిచ్చేటప్పుడు అతడు నీకు ఎందుకు బాప్తిస్మమిస్తున్నాడో స్పష్టంగా చెప్పాలి.

నీ బాప్తిస్మం తరువాత నీవు క్రైస్తవుడవు, ప్రభువు సంఘములోని ఒక సభ్యుడవు. గతంలో మీ సమాజంలో ప్రభువు సంఘం లేకపోయినప్పటికిని, అది యిప్పుడు ఉంది ఎందుకంటే నీవే క్రీస్తు సంఘం. క్రైస్తవుడుగా మారడంవలన నీవు ఉండే స్థలంలో నీవు సంఘాన్ని ఆరంభించావు.

## రెండవ మెట్టు: క్రైస్తవుడుగా జీవించడం

నీవు తీసుకోవలసిన రెండవ మెట్టు కొనసాగించవలసింది, ఎప్పటికి ముగించని

మెట్టు అంటే, అది క్రైస్తవ జీవితం జీవించడం. ఇప్పుడు నీవు క్రైస్తవుడవు, అలాటివాడవుగానే జీవించ కోరుకుంటావు. ("పెద్దలు ఏమైయుండాలో, క్రైస్తవులందరు అట్టివారై యుండాలి" అనే చార్టును 268వ పేజీలో చూడు.)

ఒక క్రైస్తవుడు ఎలా జీవిస్తాడు? క్రైస్తవ జీవితాన్ని సంక్షిప్తంగా చెప్పడానికి ఒక మంచి మార్గం, తన పేరులో గుప్తమైయున్నట్టు: క్రీస్తును వెంబడించేవాడు. అతడు క్రీస్తుకు సంబంధించినవాడు, క్రీస్తు ప్రభువు ఎలా జీవించారో అలా జీవించేవాడు (ఫిలిప్పీ. 1:21). క్రైస్తవుని బ్రతుకు క్రీస్తే.

## లేఖనాలను పరిశోధించడం

క్రీస్తును వెంబడించే ఎవడైనా ఒక విశేషమైన గుణలక్షణాన్ని కనుపరచుతాడు! అది తండ్రి యొక్క చిత్తాన్ని నెరవేర్చడం. ప్రభువైన యేసు ప్రతివిషయంలోను పరిపూర్ణుడుగా ఉన్నాడు. నీవు నేను అనుకరించునట్టు ఆయనయందు కన్పించే ఒక విశేష లక్షణం తన తండ్రికి ఆయన కనుపరచిన నమ్మకమైన విధేయత. అప్పుడు, క్రైస్తవ జీవితమంటే దేవుని చిత్తం కొరకు లేఖనాలను పరిశోధించడం, అటు పిమ్మట వినయంగా, భక్తిపూర్వకంగా, ఆ చిత్తానికి ప్రేమ పూర్వకంగా విధేయత చూపడం. ఓ క్రైస్తవుడు దేవుని వాక్యానికి దగ్గరగా నిలిచియుంటాడు. అతడు దానిని అనుదినము పఠించుతూ, తాను నేర్చుకున్న దానిని ఆచరణలో పెడతాడు.

## క్రీస్తు యొక్క జీవిత విధానాన్ని అనుకరించడానికి కృషి చేస్తుండడం

క్రీస్తు కొరకు మనం బ్రతికే బ్రతుకులో మనలను నడిపించవలసిన యితర మూడు సూత్రాలను "సువర్ణ చట్టం," కనికరము, ప్రార్థన అనేవి చేరి ఉన్నాయి. ప్రభువైన యేసును అనుకరించడంలో మంచి మార్గం, "నేను ఎలా ఆదరించబడాలి?" అని ఎల్లవేళల మనలను మనమే అడుగుకోవాలి. అప్పుడు "సువర్ణ చట్టం" (మత్తయి 7:12) మనం ఎలా ఆదరించబడాలని కోరుకుంటామో యితరుల యెడల మనం అలాగే నడుచుకొనవలసినవారమై యుంటాం. ఈ చట్టమే క్రీస్తు యొక్క జీవిత విధానం, ఈ లోకంలో జీవించడానికి యిదియే అతి శ్రేష్ఠమైన విధానం.

ప్రభువైన యేసు కనికరముగల మనిషిగా ఉండేవారు. "కనికరము" అనే పదానికి, యితరుల "తో ఫీలవ్వడం" అని అర్థం. ప్రభువు పేదలను, అవసరతలో ఉన్నవారిని, ఏకాకులను ప్రేమించారు. ఆయన హృదయం వారికొరకు వెళ్లింది. ఆయన వారికి

పరిచర్య చేశాడు. అందువలన, క్రైస్తవుడనేవాడు యితరులను గూర్చి అక్కర కలవాడైయుండాలి, తనకు చేతనైతే సహాయంచేస్తూ, ఆయన ప్రేమను నిరంతరం కనుపరచువాడైయుండాలి (మత్తయి 9:36).

యేసు దేవుని కుమారుడైయున్నప్పటికిని, ఒంటరిగాను, బహిరంగముగాను, చిన్న కూడికల్లోను ఆయన తండ్రియైన దేవునికి ప్రార్థించారు. క్రైస్తవుడు కూడా ఎల్లప్పుడు దేవునికి ప్రార్థించుతూ ఉండాలి.

ఇప్పుడు నీవు క్రైస్తవుడవు గనుక, దేవుడు నీకు తండ్రి. నిన్ను తన సొత్తు అని ఆయన చెప్పుకున్నాడు. విశ్వాసంతో కూడిన హృదయముతో ఆయనకు క్రమముగా ప్రార్థించుతూ ఉండు. నీ జీవితంలో ఆయన చిత్తం జరుగునట్లు అడుగు, ప్రభువైన యేసు నామమున ఆయనకు ప్రార్థించు. నీవు దేవునికి ఎలా ప్రార్థించవచ్చో ఒక మాదిరి యిక్కడ యివ్వబడింది:

*దేవుని సంబోధించు:* ప్రియమైన తండ్రీ,
*ఆయనను స్తుతించు:* నీ నామము పరిశుద్ధపరచబడును గాక.
*ఆయనకు కృతజ్ఞత తెలుపు:* నీవు మాకు అనుగ్రహించిన దీవెనలకు ఎంత రుణస్థులమై యున్నాము … (అంటూ కొన్నింటిని ఉదహరించు).
*ఆయనకు విన్నవించుకో:* మేమెరిగినవరకు మాకు కావలసినవి యివి. ఇవి నీ చిత్తానికి అనుకూలమైతే దయతో వీటిని ప్రసాదించండి.
*ఆయనకు విన్నవించుకో:* ఇతరులను మేము క్షమించినట్టు మా పాపములను క్షమించు. కీడునుండి మమ్ములను తప్పించు.
*ఆయనను స్తుతించు:* సమస్త మహిమ నీకే చెందునుగాక
*ముగించు:* యేసు నామమున మేము నీకు ప్రార్థించుతున్నాం. ఆమెన్.

మత్తయి 6:9–13లో ప్రభువు తన శిష్యులకు నేర్పించిన మాదిరిలోనుండి కొంతవరకు తీసినట్లు నీవు గుర్తించియుండవచ్చు. ఆయన ప్రార్థనలో కొంత భాగము మనకు వర్తించదు (ఉదాహరణకు, నీ రాజ్యము వచ్చుగాక అనే మనవి, పెంతెకొస్తు దినాన ఆయన రాజ్యం వచ్చింది గనుక), అయితే అందులో ఎక్కువ భాగం మనకు వర్తిస్తుంది. తన సొంత తలంపులను దేవునికి విన్నవించుకోబోయే సమయంలో యిది కేవలం ఒక మాదిరిగానే చూపబడిన సంగతిని ఒకడు గుర్తించుకోవాలి.

ఈ సత్యాన్ని మనం నొక్కి చెప్పుదాం: నీవు పరిపూర్ణుడవు కావు. మానవ మాత్రులు పరిపూర్ణులు కానేరరు, కాని ఆయన చిత్తాన్ని జరిగించడానికి మన హృదయాలను సమర్పించుకోగలం. మనం తప్పిపోయినప్పుడు, మనం లేచి నిలువవచ్చు, తిరిగి ఆయన

చిత్తాన్ని జరిగించడానికి పూనుకోవచ్చు. ఆయన చిత్తాన్ని జరిగించడానికి ప్రయాసపడు తున్నాం అనేది ప్రాముఖ్యమైన విషయం. మనం విశ్వాసం ద్వారా కృపచేతనే రక్షింపబడేవారమేకాని మన పరిపూర్ణతను బట్టికాదు (ఎఫెసీ. 2:8). విశ్వాసముంది అంటే, ఆయన చిత్తాన్ని జరిగించడానికి యథార్థంగా వెదకడమే పని.

ఇతరులను బాధించునంతగా మనం తప్పిపోయినప్పుడు, వారికి క్షమాపణ చెప్పుకొని దాని విషయంలో నీవు విచారిస్తున్నట్టును, భవిష్యతులో మేలుకరంగా నడుచుకొనడానికి కృషిచేస్తానని వారికి అభయమిమ్ము (యాకోబు 5:16). మనం పాపం చేసినట్టయితే, ఆ పాపము సంఘమంతటిని బాధించినట్టయితే, మనం సంఘం ఎదుటికి వచ్చి, క్షమాపణ కోరి, క్రీస్తునందు సహోదర సహోదరీలు మన కొరకు ప్రార్థించేలా విన్నవించుకొందాం (యాకొబు 5:16). దేవుడు మనలను క్షమిస్తాడు, సంఘము కూడా మనలను క్షమిస్తుంది.

క్రైస్తవుడువుగా నీవు జీవితంలో ప్రవేశించునప్పుడు, తొలిగా నీవు చదువ కోరుకునే లేఖన భాగం క్రీస్తు జీవితాన్ని గూర్చి క్రొత్త నిబంధనకు ఆరంభమైన మత్తయి, మార్కు, లూకా, యోహానులు. ఈ చదువు మరియు పరిశీలన ప్రభువు భూమి మీద ఎలా జీవించారో గ్రహించడానికి సహాయపడుతుంది. ఆయనను గూర్చి నీవు నేర్చుకొన్న యావత్తు, ఆయనను సన్నిహితంగా వెంబడించడానికి తోడ్పడుతుంది.

## మూడవ మెట్టు: దేవుని ఆరాధించడం

క్రైస్తవుడుగా నీవు ఉండవెదకడంలో నీవు తీసికొనవలసిన మూడవ మెట్టు దేవుణ్ణి క్రమంగా ఆరాధించడానికి ఆరంభించడం. మీ పరిసరంలో క్రీస్తు సంఘం ఉన్నట్టయితే, ఆదివారమున వారితో కలిసి ఆరాధించు; సంఘంగా కూడే యితర కూడికలకును వారితో కలిసిపో. ప్రతి ఆదివారమున వారు కూడుకొని పాడి, ప్రార్థించి, దేవుని వాక్యాన్ని పఠించి, ప్రభురాత్రి భోజనాన్ని జరిగించి, దేవుడు తమ్మును ఆశీర్వాదించినకొలది వారికి కలిగినదానిలోనుండి ఆయనకు (కానుకలు) సమర్పిస్తారు. ఆరాధనను వ్యక్తపరచే ఈ ప్రతి విషయంలోను నీవు వారితో పాలుపొందాలి (142వ పేజీ చూడు).

మీ సమాజంలో ప్రభువు సంఘముగా కూడే కూడిక ఏదీ లేనట్టయితే, నీ యింటనే క్రమముగా, నమ్మకంగా జరిగించే ఆరాధనను ఆరంభింపవచ్చు. ఒక ఖాళీగా ఉన్న భవనం లేక యింటిలోగాని, కనీసం చెట్టు క్రిందనేగాని జరిగింపవచ్చు. కాలక్రమంలో, కుదిరినట్టయితే, ఆరాధించుకొనడానికి అనువైన స్థలాన్ని ఒక దాన్ని నిర్మించుకోవచ్చు. ప్రభువైన యేసు నామమున యిద్దరు లేక ముగ్గురు కూడే ఏ చోటునైనా

లేఖనానుసారమైన ఆరాధన జరిగించ వచ్చునని క్రొత్త నిబంధన అంటుంది (మత్తయి 18:20).

## సంఘముగా కూడుకొనుట

క్రొత్త నిబంధనలో ఆది క్రైస్తవులు వారంలో మొదటి దినాన అంటే, ఆదివారం కూడుకునేవారు. ప్రభువు మృతులలోనుండి లేచింది ఆ రోజునే. ఆది క్రైస్తవులు ఆదివారమున ఆరాధించడానికి కూడినప్పుడు, తన మరణ పునరుత్థానాలకు జ్ఞాపకార్థంగా ఆచరించడానికిగాను ప్రభువు నియమించిన రాత్రి భోజనంలో పాలుపొందే వారు. వారు ప్రతి ఆదివారమున ఈ ప్రభురాత్రి భోజనం చేసినట్లు స్పష్టంగా ఉంది. అది "ప్రభురాత్రి భోజనము" (1 కొరింథీ. 11:20), ప్రతి ప్రభువు దినాన తీసికొనేవారు. హెబ్రీ. 10:25; 1 కొరింథీ. 11:22; 16:1, 2; మరియు అపొ. 20:7లను శ్రద్ధగా పఠించు.

## ప్రభురాత్రి భోజనాన్ని ఆచరించడం

క్రీస్తు ప్రభురాత్రి భోజనాన్ని నిర్మించినప్పుడు, ఆయన రెండు పదార్థాలను ఉపయోగించాడు: ద్రాక్షారసము మరియు పులియని రొట్టె. ఈ భోజనాన్ని ఆచరించమని ప్రభువు తన శిష్యులకు ఆదేశించినప్పుడు, ఆయన పస్కా భోజనాన్ని చేస్తున్నాడు. ఆ పస్కా భోజనంలో పులియని రొట్టె, పానీయంగా ద్రాక్షారసం చేర్చబడియుండేవి (ఒక రకమైన ద్రాక్షాపండ్లనుండి తీసిన రసము) నీళ్లు కలిపి ఈ ద్రాక్షారసం పానీయం తయారు చేసేవారు. ఆ రొట్టెను తిని తమకొరకు యివ్వబడిన ఆయన శరీరాన్ని జ్ఞాపకం చేసికోమని ఆయన తన శిష్యులకు చెప్పాడు. ఆ పాత్రలోనిది, లేక ద్రాక్షారసాన్ని త్రాగి, వారికొరకు చిందింపబడిన ఆయన రక్తాన్ని జ్ఞాపకం చేసికోమన్నాడు.

ప్రభువు యొక్క ఆదేశాలను, అపొస్తలుల కార్య గ్రంథంలోని క్రైస్తవులు ఆచరించిన దానిని నీవు వెంటాడగోరుతున్నావు. ప్రతి ఆదివారము, క్రీస్తునకు విధేయులైనవారు ఆరాధనకు కూడి రావాలి, మీరు పాడాలి, ప్రార్థించాలి. దేవుని వాక్యాన్ని పఠించాలి. ఆరాధనలోని ఏదో ఒక సమయంలో, ప్రభువైన యేసు యిచ్చిన ఆ రాత్రి భోజనంలో పాలుపొందాలి. పులియని ఆ రొట్టెను ప్లేటులో ఉంచి, క్రీస్తు శరీరాన్ని సూచించే రొట్టె కొరకును క్రీస్తు యొక్క మహా బలికొరకును దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించు. ప్రభువైన యేసు దేహాన్ని జ్ఞాపకం చేసికొనగోరిన ప్రతి క్రైస్తవుడును ఆ రొట్టెలో పాలుపొందునట్లుగా దానిని అందించు.

ప్రభురాత్రి భోజనంలోని రొట్టెను కాల్చడానికి కొన్ని సాధారణమైన పదార్థములే కావాలి: పిండి, నీరు, ఉప్పు, నూనె పులిసినది ఏదీ దానితో చేర్చకూడదు. నీ చేతి వెడల్పున ఉండే రెండు రొట్టెలను కాల్చడానికి కొలతలు ఈ క్రింద యివ్వబడ్డాయి.

పదార్థములు:

| | |
|---|---|
| 1 కప్పు గోధుమ గాని బార్లిగాని పిండి | 1 టీస్పూన్ నీళ్లు |
| 3 టీస్పూన్ నూనే | తగినంత ఉప్పు. |

చేసే విధానం:
పైన చెప్పబడిన పదార్థాలను కలిపి ముద్దచేసి, రొట్టెగా సాగ చేసి నూనేరుద్దబడిన పెనము మీద ఉంచి, పోయ్యిమీద మెల్లగా సెగ తగలనీయ్యి. రొట్టె మాడనవసరం లేదు. చక్కగా ఉడికితే చాలు.

రెండవది, ద్రాక్షారసం పోయబడిన కప్పునుగాని, కప్పులనుగాని తీసికో. ఆ పాత్ర కొరకును మన పాపక్షమాపణకొరకు ప్రభువైన యేసు కార్చిన అమూల్యమైన రక్తము కొరకును దేవునికి ప్రార్థించుతూ కృతజ్ఞతాస్తుతులు చెల్లించు. ఆ ప్రార్థన అయిన తరువాత, అక్కడున్న క్రైస్తవులకు దానిని అందించు. మనకొరకు చిందింపబడిన ఆయన రక్తాన్ని జ్ఞాపకం చేసికొంటూ దానిలో వారు పాలుపొందేలా చూడు.

ప్రభువు ఆ రాత్రి భోజనాన్ని ఆజ్ఞాపించినప్పుడు "ద్రాక్షాపండ్లరసాన్ని" ఆయన ఉపయోగించాడు. నేటి లోకమంతటిలో ద్రాక్షాపండ్లరసం లభ్యమౌతుంది; అయినా, మీ ప్రాంతంలో అది కొనడానికి కుదరనప్పుడు, ఒక పాత్రలో ద్రాక్షాలను పిండి రసం తయారు చేసికోవచ్చు. దాన్ని భద్రపరచడం చేతనైతే ద్రాక్షల పండ్లకాలంలో పిండుకొన్నది, సంవత్సరమంతటికి వచ్చేలా చేసికోవచ్చు. ఎండిన ద్రాక్షలను నీళ్లలో మరగపెట్టికూడా ద్రాక్షారసాన్ని పొందవచ్చు. ఎండిన ఆ ద్రాక్షపండ్లను తీసివేసి, మిగిలిన రసాన్ని ప్రభురాత్రి భోజనంలో ఉపయోగించుకోవచ్చు.

## కానుకల సమర్పణ, లేదా యిచ్చుట

ప్రభువు పని నిమిత్తము క్రైస్తవులలో ప్రతి ఒక్కడు "కొంత సొమ్మును నిలువ చేయవలెను." సంఘము ఆరాధనకు కూడి వచ్చినప్పుడు, తగిన సమయంలో, క్రొత్త నిబంధన బోధిస్తున్నట్టు, తాను వర్ధిల్లినకొలది తాను యిచ్చే అవకాశాన్ని ప్రతి క్రైస్తవునికి కల్పించాలి (1 కొరింథీ. 16:1, 2), ఇలా యివ్వడానికి అనుకూలంగా చందా పట్టే వస్తువులను పంపాలి; లేదా తమ డబ్బును లేక విలువైన కానుకలను వేసే ఒక స్థలాన్ని ఏర్పాటు చేయాలి. ఇది

ఆరాధనను కనుపరచే లేక వ్యక్తపరచే ఒక విధానమని జ్ఞాపకముంచుకొని సగౌరవంగాను, యిష్టపూర్వకంగాను ఈ పని జరిగించాలి. ఇవ్వబడిన కానుకలు సంఘము పనికి ఉపయోగించాలి. ఉదాహరణకు, ఈ కూర్చబడిన కానుకలు యితరులకు సువార్త ప్రకటించే పనిలో వాడవచ్చు, పేదలకు సహాయం చేయవచ్చు, పఠనం కొరకు బైబిళ్లను కొనవచ్చు, సంఘపు పనికి సంబంధించిన మరి ఏ యితర పనికైనా ఉపయోగించవచ్చు. కూర్చబడిన ధనాన్ని ఎలా వాడాలనేది సంఘ తీర్మానాన్నిబట్టి జరగాలి, ఒకే వ్యక్తి దాన్ని తీర్మానించ కూడదు.

ఆరాధనా కార్యక్రమాలు ఎలా ప్లాన్ చేయాలో యిక్కడ ఒక ఉదాహరణ యివ్వబడింది:

ప్రార్థన
పాట లేక పాటలు
లేఖనంలోనుండి ఒక అధ్యాయాన్ని చర్చించడం లేదా సమర్థుడైన
సువార్తికుడు లేక ఉపదేశకుడు ఉంటే ఒక ప్రసంగం
పాట
ప్రభురాత్రి భోజనాన్ని గూర్చి ఒక లేఖనం చదవడం
ప్రభురాత్రి భోజనాన్ని ఆచరించడం
పాట
ప్రతివాడు తాను వర్ధిల్లిన కొలది యివ్వడం
పాట
ప్రార్థన

ఆరాధనా కార్యక్రమాన్ని ఎలా ఏర్పాటు చేసికొన్నా, ఆరాధనకు సంబంధించిన ప్రతి భాగము అందులో చేర్చబడాలి.

## స్థానిక సంఘ కూడికలను ఏర్పరచుకొనుట

"క్రమముగాను మర్యాదగాను" స్థానిక సంఘము యొక్క పనిని జరిపించాలంటే (1 కొరింథీ. 14:40), సంఘములోని పురుషులు తరుచుగా కూడవలసియుంటుంది. అందులో పెద్దలు లేనప్పుడు యిది మరి ఎక్కువగా అవసరమై ఉంటుంది. ఈ మీటింగులు దేవుని కొరకు చట్టాలు చేయడానికి కాదు సుమీ, క్రీస్తుకు అనుకూలమైనట్టు, స్థానిక సంఘము యొక్క ఆరాధన, పని జరగడమే. ఇలాటి ఆరాధనకు అనుకూలమైన స్థలము,

సమయము, ఆరాధనలో సహాయపడే ఆయా కార్యక్రమాల విషయంలో పని అప్పగింతలు, సత్క్రియలకొరకైన ఏర్పాట్లు, యితర ఆత్మసంబంధమైన సంగతులను చర్చించుకొన, నిర్ణయాలు తీసికొనడానికి ఈ మీటింగులు తోడ్పడతాయి. ఈ మీటింగులో పాల్గొనే ప్రతివాడును క్రీస్తు వంటి తత్వంతో మసలుకొనడం అత్యవసరం (ఎఫెసీ. 4:1-3). ఒకప్పుడు ఒకడు యిలా అన్నాడు, "ప్రతివాడు తన మాట పలకడానికి హక్కుగలవాడై యున్నాడు, కాని ఎవడును తన మార్గాన్ని ఎదురుచూడ హక్కుగలవాడు కాడు." ఇది మంచి లక్ష్యం.

స్థానిక సంఘ విషయాలు చర్చించుకొనుచుండగా, ప్రతి నిర్ణయాన్ని గూర్చి ఈ ప్రశ్నలు అడుగబడవలసియుంది:

- ఇది లేఖనానుసారమైనదేనా?
- ఇది దేవుని మహిమపరచుతుందా?
- ఇది క్షేమాభివృద్ధిని కలిగిస్తుందా?
- ఇది పని చేస్తుందా?

ఈ మీటింగులు ఎంత తరచుగా జరిగించాలి, ఎంత సమయం తీసికోవాలనే విషయాలపై పురుషులందరు ఏకీభవించవలసి యుంటుంది. పురుషులలో అధిక సంఖ్యాకులు ఏ సమయంలో కూడగలరో ఏరుకోవాలి. ఈ మీటింగులను నడిపించడానికిగాను బాగుగా ఎదిగిన క్రైస్తవ సహోదరులను సెలెక్ట్ చేసికోవాలి. ఈ బాధ్యతను తీసికొనేవారు మారుతూ ఉండడం జ్ఞానయుక్తంగా ఉంటుంది. ఇది అధికారం చేసే పొజిషన్ కాదు, ముందుకు సాగవలసినదానిలో చేయదగిన విధమిది. సూత్రాలకు సంబంధించి తీసికొనే నిర్ణయాలు ఏకగ్రీవంగా ఉండాలి. ఎవరో ఒకరు తీసికొన్న నిర్ణయాలను రికార్డు చేస్తూ ఉండాలి. ఆ మీటింగు ఈ క్రమములో ఉండవచ్చు:

ప్రార్థన
పాత బిజినెస్ – గత మీటింగునుండి వదలినవాటి విషయంలో చర్చ; కార్యసిద్ధిని గూర్చిన రిపోర్టు, అప్పగింపబడిన బాధ్యతల రిపోర్టు
క్రొత్త బిజినెస్ – అవసరతలను గూర్చి ఆలోచించడం, భావి ప్లాన్లు, పని అప్పగింతలు, ఆత్మ సంబంధమైన అక్కరలు.
ప్రార్థన

## దేవుని అనుదినం ఆరాధించు

అనుదినము నీ హృదయంలోను, భౌతికమైన నీ కుటుంబంలోను దేవుని ఆరాధింప నీవు కోరవచ్చు. ప్రతి భోజన సమయంలోను భోజనంకొరకు స్తుతులు సమర్పించు కొంటూ, నీ దేవునికి ప్రార్థించు. మీకున్న అవసరతలను దేవుని సముఖానికి తెచ్చి, మీకు చేసిన మేళ్లన్నిటిని బట్టి ఆయనను స్తుతించి, కృతజ్ఞతాస్తుతులను చెల్లించుతూ క్రమముగా నీ కుటుంబముతో దేవునికి ప్రార్థించు.

ఆదివారం మాత్రమేగాక, యితర సమయాల్లోకూడా దేవుని ఆరాధించాలని నీవు కోరుకుంటావు. ఆదివారంలో ఆరాధన క్రమంతో పాటు ప్రభురాత్రి భోజనంలోను, కానుకలు సమర్పించడంలోను నీవు ఎల్లప్పుడు కూడుకుంటావనుకో. దానికి మించి, ఆ వారంలో బైబిలు పఠనం, ప్రార్థన, పాడటం అనే వాటికొరకు సాటి క్రైస్తవులతో నీవు కూడుకొన గోరతావు. క్రైస్తవులు తరచుగా కూడుకొనడం, కలిసి ఆరాధించడం, ప్రభువునందు ఒకరినొకరు బలపరచుకొనడం ప్రాముఖ్యం.

ప్రభువు యొక్క దాసుడవుగా, ఆయన వాక్యాన్ని చదువుటద్వారాను, పరిశీలించుట ద్వారాను ఆయనను నీతో మాట్లాడనిమ్ము. ఆయనకు ప్రార్థించుట ద్వారా నీవు కూడా అనుదినము ఆయనతో మాట్లాడవచ్చు.

# నాల్గవ మెట్టు: సత్క్రియలు జరిగించడం

నీవు తీసికొనవలసిన నాల్గవ మెట్టు ప్రభువును సేవించడం. నీవు యిప్పుడు క్రైస్తవుడవై యున్నావు, క్రీస్తును వెంబడించువాడవు, గనుక ఆయన జీవించిన విధంగా నీవును జీవించు. ఆయన మేలు చేయుచు సంచరించినట్టు చెప్పబడింది (అపొ. 10:38).

## సువార్తను పంచుకొనడం

క్రైస్తవులు సువార్తను వ్యాపింపజేయాలి, సువార్తను పంచుకోవాలి. ప్రభువైన యేసు పరలోకానికి వెళ్లకముందు, “సర్వలోకానికి వెళ్లి, సర్వసృష్టికి సువార్తను ప్రకటించ” వలసిందిగా ఆయన మనకు ఆదేశించాడు (మార్కు 16:15). సువార్తను సృష్టించడానికి క్రీస్తు మృతినొందాదు; అది ప్రతివానికిని ప్రకటింపబడేలా మనం యిప్పుడు చూడాలి. సువార్తను వ్యాపింపజేసే ఒక మార్గం నీవు యితరులను ఈ పుస్తకం చదవమని అడుగవచ్చు. క్రైస్తవులుగా మారేలా నీవు వారిని ప్రోత్సాహించు. ఇతరులను క్రీస్తువద్దకు నడిపించడానికి మనకు చేతనైనదంతా చేద్దాం.

## ఇతరులకు క్షేమాభివృద్ధి కలిగించు

క్రైస్తవుని యొక్క మరొక పని యితరులకు క్షేమాభివృద్ధిని కలిగించడం. "క్షేమాభివృద్ధి కలిగించు" అనే మాటకు కట్టు అని అర్థం. పదిహేను లేక అంతకు మించిన సభ్యుల స్థానిక సంఘమున్నట్లయితే, Truth For Today World Mission Schoolకు (279వ పేజీలో ఉన్న అడ్రసును ఉపయోగించి) వ్రాయుము. బైబిలు చదవడంలో నీకు సహాయపడే పుస్తకాలు పంపుతాం. ప్రభువు యొక్క మార్గంలోను, జ్ఞానమందును మనం ఎదుగుటలో కొనసాగుదాం. మనతో కూడా ఎదగడానికి యితరులను కూడా ప్రోత్సాహించుదాం.

## ఇతరులకు సహాయం చేయడం

ధర్మకార్యాలు జరిగించడంలోను మనం పనికలిగి యుండగోరదాం. "పేదవానికి సహాయపడేలా నేనేమి చేయగలను?" అని నిన్ను నీవే అడుగుకో. అవసరతలో ఉన్న వారిపట్ల నీవు శ్రద్ధ కనుపరచకున్నట్లయితే, నీవు క్రీస్తువలె ఉండలేవు (మత్తయి 25:31–46).

క్రైస్తవులు జరిగించే కొన్ని మంచి పనులు యిక్కడ సూచింపబడ్డాయి:
ఇతరులకు సువార్తను ఉపదేశించు
రోగులకు సేవచేయి
దేవుని గూర్చి నేర్చుకొనుటకు చిన్న బిడ్డలకు సహాయపడు
ఆకలిగొన్న వారికి ఆహారము పెట్టు
దిక్కులేని వారికి, విధవరాండ్రకు సహాయం చేయి. చెరసాలలో ఉన్న వారిని చూడవెళ్లు
ఆతిథ్యము చేస్తూ ఉండు
క్రైస్తవ సాహిత్యాన్ని పంచిపెట్టు
యితరులను ఆరాధనా కూడికలకు ఆహ్వానించు
యితరుల కొరకు ప్రార్థించు
చదువుకోలేని వారికొరకు బైబిలు చదివి వినిపించు

సేవచేయడానికి ప్రభువు ఈ లోకానికి వచ్చారు. ఆయన "పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెను" (మార్కు 10:45).

ప్రభువైన యేసు మరణించిన విధంగా మనం యితరులకొరకు మరణించలేం; కాని సువార్తను వారికి ఉపదేశించుట ద్వారాను, క్రీస్తులోనికి ఎదుగునట్లు వారికి సహాయపడుట ద్వారాను, తాము బాధపడుతున్నప్పుడు కనికరము చూపుట ద్వారాను మనం యితరులకొరకు జీవించగలము.

## ముగింపు

అపొ. 8లో ఐతియొపీయుడైన గొప్పవాని కథను నీవు చదివితివా? లేకుంటే, ఈ పుస్తకాన్ని చదవడం నిలిపి, ఆ కథను చదువు. అతనికి సువార్తను బోధించడానికి ఫిలిప్పు అతని యొద్దకు పంపబడ్డాడు. సంతోషంగా సువార్తను అంగీకరించి ఆ ఐతియొపీయుడు క్రైస్తవుడయ్యాడు.

ఫిలిప్పు ఒక దైవ ప్రేరేపితుడైన మనుష్యుడు. నీవు చదివే ఈ పుస్తకం దైవ ప్రేరేపితమయ్యింది కాదు. (ఈ చివరి భాగంలో ఉన్న క్రొత్త నిబంధన తప్ప) అయినా, ఈ పేజీల్లో క్రీస్తు తెచ్చిన రక్షణను గూర్చియు, ఆయన స్థాపించిన సంఘమును గూర్చియు క్రొత్త నిబంధన ఏమి బోధిస్తుందో దానిని చదివావు. ఈ విధంగా ఈ పేజీలు బైబిలు అనే దైవ ప్రేరేపిత గ్రంథాన్ని నీకు చూపాయి. ఇక్కడ నీవు చదివిందేదో దానిని లేఖనాలతో పోల్చి చూడు. క్రొత్త నిబంధన ఏమి బోధిస్తుందో దానినే మేము నీకు ఉపదేశింప ప్రయాసపడినట్టు నీవు చూడగలవు.

రక్షింపబడే అవకాశాన్ని దేవుడు ఆ ఐతియొపీయునికి ప్రసాదించాడు. అది దీర్ఘంగా కొనసాగిన చదువు కాదు; తాను క్రైస్తవుడెలా అవ్వాలి, క్రైస్తవుడుగా ఎలా జీవించాలి అనేదానికి సరిపోయినంత పఠనం మాత్రమే. అలాటి ఉపదేశాన్నే మేము నీకు యివ్వ డానికి ప్రయత్నించాము. ఆ తరుణం యిప్పుడు నీది. ఈ అవకాశాన్ని సంపూర్ణంగాను పూర్తిగాను నీవు ఉపయోగించు కొందువు గాక. నిష్కాపట్యంగా మేము నీకు వీడ్కోలు పలుకుతున్నాం. తన కుమారుని ద్వారా ఆయన నీకు అనుగ్రహించిన సువార్తకు లోబడుతుండగా, దేవుని నిండైన దీవెనలు నీ మీద కుమ్మరింపబడునుగాక. అంతకు ముందుకాకపోయినా, నిన్ను పరలోకంలో కలిసికొనడానికి మేము ఎదురు చూస్తూ ఉంటాం.

## పరిశీలనకైన ప్రశ్నలు

(*జవాబులు – 261వ పేజీలో*)

1. ప్రభువైన “యేసుతో నీవు ఏమి చేయబోతావు?” అనే ప్రశ్న ఎందుకు నిత్యత్వంతో సంబంధపడియుంటుంది?
2. శిశువులు మరియు చిన్న పిల్లలు బాప్తిస్మం పొందవలసి యుంటారా? ఎందుకు? లేక ఎందుకు కాదు?
3. బాప్తిస్మము యొక్క ఉద్దేశమేమి?
4. క్రీస్తు సంఘాన్ని కనుగొనడానికి నీకు సహాయపడే కొన్ని ప్రశ్నలేవి?
5. బాప్తిస్మము నీటిలో సమాధి చేయబడడమని బోధించే లేఖన భాగమేది?
6. క్రైస్తవుని జీవితాన్ని సంక్షిప్తం చేయడానికి మంచి మార్గమేది?
7. క్రైస్తవుడు దేవుని వాక్యానికి ఎందుకు దగ్గరగా నిలిచియుండాలి?
8. ప్రతి ఆదివారం దేవుని ఆరాధించడానికి సంఘం కూడివస్తుంది. ఆరాధనను వ్యక్తపరచడానికి ఏమి జరిగించాలి?
9. ప్రభురాత్రి భోజనాన్ని ఏర్పరచేటప్పుడు ఏ రెండు పదార్థాలను యేసు ఉపయోగించాడు?
10. క్రైస్తవుడవై, క్రైస్తవుడుగానే జీవించడానికి నీవు అనుసరించవలసిన నాలుగు మెట్లు ఏవి?

## పద సహాయకారి

**లేఖనములు –** బైబిలు, పాత క్రొత్త నిబంధనలు రెండును, పాత నిబంధన యూదులకు దేవుని చట్టమైయుండి, జనులందరు నేడు అనుసరించి నడుచుకోవలసిన క్రొత్త నిబంధనకు దారి తీసింది (గలతీ. 3:24). (బైబిలు) దేవుని సృష్టియొక్క సంక్షిప్త సమాచారము, ఆయన ఏర్పరచుకొన్న ఇశ్రాయేలీయులకు యివ్వబడిన చట్టములు, దైవ ప్రేరేపితమైన పద్య కావ్యము, దేవుడు తన ప్రవక్తలద్వారా అనుగ్రహించిన ఉపదేశాలు.

[1]క్రొత్త నిబంధన స్థానిక సంఘముల నిర్వహణ సాధారణమైనది, ప్రాథమికమైనది. మొదట, సువార్తికులు, ఉపదేశకులు సువార్తను ప్రకటించి, వాక్యాన్ని ఉపదేశించారు. ప్రతి స్థానిక సంఘము తగినంత వృద్ధి చెందినప్పుడు, బహువచనంలో పెద్దలు ఏర్పరచబడతారు (కొన్నిసార్లు వారిని బిషప్పులని, కాపరులు, పాష్టర్స్

అనియు పిలువబడతారు). వారు స్థానిక సంఘాన్ని నడిపించుతూ, కాస్తూ ఉంటారు. మూడవది, పెద్దలయొక్క పర్యవేక్షణలో ప్రతి స్థానిక సంఘానికి సేవచేసే పరిచారకులనే వారు ఉంటారు. [2]సంఘానికి శిరస్సుగా క్రొత్త నిబంధన ఒక్కరినే పేర్కొంటుంది: ఆయన క్రీస్తు. ఆయన సంఘానికి భూసంబంధమైన కేంద్రస్థానం లేదు; ప్రతి స్థానిక సంఘము కూడా క్రీస్తు యొక్క నాయకత్వాన్ని మాత్రమే వెంబడిస్తుంది.